# ఇదీ గ్రామ సచివాలయం

- 12 శాఖలకు సంబంధించి సేవలు
- అందుబాటులో 10 మంది సిబ్బంది
- ఊరూరా మహిళా పోలీసు సహాయకులు, డిజిటల్ అసిస్టెంట్లు, గ్రామీణ ఇంజినీర్ల నియామకం

**ఈనాడు, అమరావతి:** రాష్ట్రంలోని అత్యధిక గ్రామ పంచాయతీల్లో మహిళా పోలీసు సహాయకులు రాబోతున్నారు. వీరికి తోడుగా డిజిటల్ అసిస్టెంట్, సంక్షేమ సహాయకులు, గ్రామీణ ఇంజినీర్ల నియామకానికి కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చిన విధంగా గ్రామ సచివాలయాల ఏర్పాటుకు సర్కారు కార్యాచరణ సిద్ధం చేసింది. మొత్తం 13,065 గ్రామ పంచాయతీలకు సంబంధించి 9,500 గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయాల్సి ఉందని లెక్కగట్టారు. ఒక్కో సచివాలయంలో మొత్తం 12 శాఖలకు సంబంధించిన సేవలు అందించేందుకు 10 మంది సిబ్బంది ఉండేలా అధికారులు ప్రణాళిక తయారు చేశారు. గ్రామ సచివాలయాల్లో వివిధ శాఖల నుంచి ఎంత మంది సిబ్బంది అవసరం, ప్రస్తుతం అందుబాటు ఉన్నది ఎంత మంది? ఖాళీలు ఎన్ని ఉన్నాయన్న వివరాలు కూడా రూపొందించారు.

## గ్రామ సచివాలయంలో ఉండే శాఖలు

| శాఖ | అధికారి |
|---|---|
| పంచాయతీరాజ్ | పంచాయతీ కార్యదర్శి |
| రెవెన్యూ | గ్రామ రెవెన్యూ అధికారి(వీఆర్వో) |
| వ్యవసాయం | బహుళ ప్రయోజన విస్తరణ అధికారి (ఎంపీఈవో) |
| పశుసంవర్ధకం | గోపాలమిత్ర |
| విద్యుత్తు | లైన్‌మెన్, విద్యుత్తు సహాయకుడు |
| పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ | గ్రామీణ ఇంజినీరు |
| సంక్షేమం, గ్రామీణాభివృద్ధి | సంక్షేమ సహాయకుడు |
| గ్రామీణాభివృద్ధి | పారిశుద్ధ్య సహాయకుడు |
| వైద్య, ఆరోగ్యం | ఏఎన్ఎం, ఆశ కార్యకర్త |
| పోలీసు శాఖ | మహిళా పోలీసు సహాయకురాలు |
| ఐటీ శాఖ | డిజిటల్ అసిస్టెంట్ |
| గ్రామీణాభివృద్ధి | ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు |

## రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సచివాలయాల్లో సిబ్బంది లెక్క ఇదీ..

| ఉద్యోగి | అవసరం | ప్రస్తుతం ఉన్నవారు | కొత్తగా నియమించాల్సినవారు |
|---|---|---|---|
| పంచాయతీ కార్యదర్శి | 14,399 | 7,648 | 6,751 |
| వీఆర్వో | 10,581 | 8,426 | 2,155 |
| ఎంపీఈవో | 10,581 | 4,100 | 6,481 |
| గోపాలమిత్ర, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ | 10,581 | 5,869 | 4,712 |
| ఏఎన్ఎం | 11,915 | 11,666 | 249 |
| విద్యుత్తు సహాయకుడు | 10,894 | 7,000 | 3,894 |
| గ్రామీణ ఇంజినీరు | 13,378 | 0 | 13,378 |
| సంక్షేమ సహాయకుడు | 10,581 | 0 | 10,581 |
| మహిళా పోలీసు సహాయకురాలు | 10,894 | 0 | 10,894 |
| డిజిటల్ అసిస్టెంట్ | 10,581 | 0 | 10,581 |